కులకచర్ల, అక్టోబర్ 17 : మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామ శ్రీగురుదత్త ఫంక్షన్‌హాల్ లో నిర్వహించిన చండీహోమంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, నిర్వాహకులు కాంగారి ఆంజ నేయులు దంపతులు, నాయకులు పీరంపల్లి రాజు, జనార్ధన్‌రెడ్డి, బుచ్చయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేత

కులకచర్ల, అక్టోబర్ 17 : మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ పరిధిలోని లాల్‌సింగ్ తండాకు చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్ అనారోగ్యంతో చికిత్స చేయించుకున్నాడు. ఇందుకుగానూ లక్షా 50వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీని గురువారం అంద జేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కులకచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ఎల్వోసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడమటి అంజిల య్యగౌడ్, ఆనందం, నర్సింహులు, మహేశ్, రమేశ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పాంబండ గిరిప్రదక్షిణ

కులకచర్ల, అక్టోబర్ 17: పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని బండవెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర పాంబండ గిరి చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం దేవాలయంలో శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

బంట్వారం (కోట్‌పల్లి), అక్టోబర్17 : మిషన్ భగీరథ నీటి సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో డానియల్ పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాల యంలో మిషన్ భగీరథ వాటర్ మెన్‌లు, పంచాయతీ కార్యదర్శులకు నీటి సరఫరా పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బం దులు ఉన్నా వాటిని సరి చేసుకుని సరఫరాను కొనసాగించాలన్నారు. ఎక్కడ కూడ నీటిని వృథా పోనియ రాదని చెప్పారు. అంతేకాక శుద్ధమైన నీటిని ఎట్టి పరిస్థితిలో కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత మీదేనన్నారు. కార్యక్రమంలో ఏఈ వేణుమాధవ్, మాస్టర్ ట్రైనర్ ఉదయ్‌రావు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వీధినాటకం కళాకారులకు విరాళం అందజేత

దోమ, అక్టోబర్ 17: మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి మహా త్యం వీధి నాటకం ప్రారంభోత్సవానికి హాజరైన కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వ రమ్మ నాటక మండలికి పదకొండు వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.ఈ కార్య క్రమం లో మాజీ ఎంపీటీసి నవాజ్‌రెడ్డి, లక్ష్మినారాయణగౌడ్,జీడి లింగయ్య, బాల్‌రెడ్డి, నాట కోపా ధ్యాయులు రాములు, నర్సింహులు, బాలరాజు, హనుమాన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

కులకచర్ల, అక్టోబర్ 17 : గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్ కేంద్రప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో శ్రీరామలింగేశ్వర గోశాలలో అయ్యప్పస్వాములతో కలిసి గోవులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవును పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లుగా హిందువులు నమ్ముతారని దీనికి గాను గోవులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కార్యక్రమంలో జంగం చంద్రశేఖర్, అయ్యప్పసేవా సమితి ఈశ్వరయ్య, రాఘవేంద్రచారి, శ్రీనివాస్‌దత్తు, చేపల పెంటయ్య, పూరకొండ కేశవులు, నర్సింలు, శివకుమార్, మైత్రి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి వాగులో శవమై తేలాడు..

మర్పల్లి, అక్టోబర్ 17: అదృశ్యమైన వ్యక్తి వాగులో శవమై తేలాడు. పంచలింగాల్ గ్రామానికి చెందిన సోమారపు శంకరయ్య (61) మంగళవారం ఉదయం పని నిమిత్తం పొలానికి వెళ్లాడు.. రాత్రి అయిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి చూడగా.. అక్కడ శంకరయ్య దుస్తులు, చెప్పులు మాత్రమే కనిపించాయి.. గురువారం పొలం సమీ పంలో ఉన్న వాగులో శంకరయ్య మృత దేహం కనిపించింది. గ్రామస్తులు పోలీసులకు సమా చారం అందించడంతో మృతదేహాన్ని మర్పల్లి దవాఖానాకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. శంకరయ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా వాల్మీకి జయంతి

వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, అక్టోబర్ 17: శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం పరిగి మునిసిపల్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూల మాల వేసి పుష్పాంజలి ఘటించారు. పురు షోత్తముడు శ్రీరామచంద్రుడి చరిత్రను తన రామాయణం ద్వారా సకల మానవాళికి అందించిన మహనీయులు వాల్మీకి అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, వెంకటేశ్, మేనేజర్ నరేష్‌కుమార్, సీని యర్ అసిస్టెంట్ దశరథం, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యపనుల పర్యవేక్షణ

కాగా పట్టణంలోని పలు కాలనీల్లో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పర్యవేక్షించారు. ప్రతి వార్డులోని మురికి కాలు వలు క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని సూచించారు. ప్రజలు సైతం చెత్తను బయట పారవేయవద్దని, తడి, పొడి చెత్తను చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలన్నారు. ప్రతి కాలనీ శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

75శాతం సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు

వికారాబాద్, అక్టోబర్ 17 : ప్రతీ సంవత్స రం వర్షాకాలం సీజన్‌లో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వర్షాకాలం ప్రారంభం నుంచే 75శాతం సబ్సిడీ పై పశుగ్రాస విత్త నాలు అందించనున్నట్లు జిల్లా పశు వైద్యా ధికారి డాక్టర్ సదానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మేలు జాతి గడ్డి విత్తనాలు జిల్లా లోని ప్రతీ పశువైద్య సెం టర్‌లో పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాకాల సీజన్ ముగింపులో ఇంకా వర్షా లు పడుతుండగానే, తడి చెమ్మ వాతావ రణం ఉండగానే పాడి రైతులందరూ తమ పొలంలో కొంతమేర పశుగ్రాసం పండించి రాబోయే ఎండాకాలంలో పశుగ్రాస కొరత లేకుండా పాలదిగుబడ చేసుకోవచ్చన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ఎమ్మెల్యే బుయ్యని బ్రదర్‌కు ఎస్కార్ట్!

బషీరాబాద్, అక్టోబర్ 17: తాండూరు ఎమ్మె ల్యే బుయ్యని మనోహ ర్‌రెడ్డి సోదరుడు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి కి పోలీసులు ఎస్కార్ట్ కల్పించడంతో చర్చనీ యాంశంగా మారింది. గురువారం మండల కేంద్రంలో ఓ దుకా ణం ప్రారంభం కోసం బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి వచ్చాడు. దీంతో పోలీసులు అత్యుత్సా హం ప్రదర్శించడంపై పలువురు చర్చించుకున్నారు. ఏ హోదాలో ఎస్కార్ట్ కల్పించారని ఎవరికి వారు మాట్లాడుకున్నారు. అయితే ఎస్కార్ట్‌తో శ్రీని వాస్‌రెడ్డి వస్తున్న దృశ్యాలను విలేకర్లు ఫొటోలు తీయడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. కాన్వాయ్ నుంచి పోలీస్ వాహనాన్ని తప్పించారు. కాగా ఈ విషయంపై ఎస్ఐ గఫార్ మాట్లా డుతూ తాను అక్కడి నుంచి వస్తుంటే పోలీసులు వచ్చారు అంతే తప్ప ఎవ్వరికీ ఎస్కార్ట్ ఇవ్వ లేదు ఆయనకు ఏ హోదా ఉందని ఎస్కార్ట్ ఇస్తాం అన్నారు.

ఊరిలో గంజాయి పండించి..

పట్నంల అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

వెంగళరావునగర్, అక్టోబర్ 17: పల్లెటూరిలోని పొలంలో గంజాయి పండించి.. పట్నంలో అమ్ముతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 6 కిలోల 300 గ్రాముల గంజాయి, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్ఆర్ నగర్ ఇన్ స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్- ఒడిశా సరి హద్దుల్లో ఉన్న పాడేరు జిల్లాకు చెందిన మాధవరావు (20) నగరం లోని ఎల్లారెడ్డిగూడలో ఉంటూ హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవల వాయిదాల పద్ధతిలో ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేశాడు. డబ్బు లేకపోవడంతో వాహనం వాయిదాలు చెల్లించడంలేదు. అతడికి పరి చయం ఉన్న అలెక్స్, రాకేశ్‌ను సంప్రదించాడు. అలెక్స్‌కు గంజాయి పీల్చే అలవాటుంది. తన స్వగ్రామంలో గంజాయి పండించి.. తానే స్వయంగా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు అలెక్స్ చెప్పాడు. అతడి మాటలు నమ్మిన మాధవరావు తన స్వగ్రామానికి వెళ్లి.. అక్కడ అతడి సోదరుడు కేశవరావు పండిస్తున్న గంజాయిని రైలులో నగరానికి తీసుకొచ్చి ఎల్లారెడ్డిగూడలోని తన గదిలో పెట్టు కున్నాడు. ఈ గంజాయిని తన మరో మిత్రుడైన రాకేష్‌తో కలిసి విక్రయించేం దుకు బల్కంపేట సమీపంలోని నేచర్‌క్యూర్ రైల్వే స్టేషన్ వద్దకు చేరు కున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్, ఇతర సిబ్బంది కలిసి దాడి చేశారు. మాధవరావు, రాకేశ్‌ను అరెస్టు చేసి, ఓ ద్విచక్ర వాహనం, 6 కిలోల 300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో పట్టుబడ్డ మాధవరావు, రాకే ష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న అలెక్స్, కేశవరావు కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ సమావే శంలో ఎస్సైలు రాజు రాథోడ్, నర్సింగ్‌రావు, అఖిల, ఏఎస్సై బాల రాజు సిబ్బంది పాల్గొన్నారు .

పట్టుబడిన నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 17: కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ పార్కులో గంజాయి విక్రయిస్తున్న నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను కేపీహెచ్‌బీ పోలీలులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 1300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్ డీమార్ట్ సమీపంలోని పార్కులో నలుగురు యువకులు గంజాయి విక్రయిస్తున్నారంటూ పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు వెంటనే పార్కు వద్దకు చేరుకుని అనుమానాస్పద స్థితిలో కనిపించిన యువకులను అదుపులోకి తీసుకొని విచారించారు. ప్యాకెట్లలో గంజాయి లభించింది. గంజాయి విక్రయిస్తున్న వారిలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రాజేశ్ (24), రమేశ్ కృష్ణ (27), నక్కా నాగ వంశీ (23), పల్నాడు జిల్లాకు చెందిన జంపని సాయిగోపీ విహారి (26) ఉన్నారు. ఈ నలుగురు యువకులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులని, పశ్చిమ గోదావరి జిల్లా నుంచి గంజాయిని నగరానికి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై కేసు నమోదు చేసి, వారి వద్ద 1300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

ముంబై సైబర్ క్రైమ్

పోలీసులమంటూ..

రూ.90 వేలు కాజేసిన సైబర్ నేరగాళ్లు..

వెంగళరావునగర్, అక్టోబర్ 17: ముంబై సైబర్ క్రైం పోలీసులమంటూ బురిడీ కొట్టిం చిన సైబర్ క్రిమినల్స్ రూ. 90 వేలు కాజే శారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకా రం.. ఎల్లారెడ్డిగూడకు చెందిన బి.శివకుమార్ (30) సిస్టమ్ అడ్మిన్‌గా పని చేస్తున్నాడు. అత డికి ఈ నెల 15న ఫిడెక్స్ కస్టమర్ కేర్ నుంచి కాల్ చేస్తున్నామంటూ ఓ ఫోన్ కాల్ వచ్చింది. మీరు పంపిన పార్సిల్‌లో డ్రగ్స్ ఉ న్నాయి.. పాస్‌పోర్ట్ కూడా ఉంది.. ఈ కాల్ ను ముంబై సైబర్ క్రైమ్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తు న్నాను.. అని చెప్పారు. అనంతరం వాట్సాప్ ద్వారా కాల్ చేసిన సైబర్ నేరగాళ్లు.. తాము ముంబై సైబర్ క్రైం బ్రాంచ్ నుంచి మాట్లాడు తున్నామంటూ.. మీ ఆధార్ కార్డ్ ను అసాం ఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు.. ముంబైలోని 3 వేర్వేరు బ్యాంకు ఖాతాలకు ఆధార్‌కార్డ్ అనుసంధానమై ఉన్నది.. చెప్పా డు. మనీ లాండరింగ్ కేసులు, టెర్రరిస్ట్ కార్య కలాపాలకు వినియోగించారని ఫోన్ చెప్పా డు. దర్యాప్తునకు సహకరించాలని.. రెండు పీడీఎఫ్ ఫైల్స్‌ను పంపారు. సీబీఐ పంపి నట్టు ఉన్న డాక్యుమెంట్‌పై దర్యాప్తునకు సహ కరించాలని ఉంది. కేసు దర్యాప్తు చేసేందుకు తాము చెప్పిన ఖాతాలకు డబ్బు పంపాలన్నా రు. బాధితుడు రూ.45,454 మొదటిసారి, రెండోసారి రూ.45,454లు పంపించాడు. రెండు దఫాలు రూ.90,908 పంపించాడు. ఇంకా డబ్బు పంపాలని కోరడంతో.. శివకు మార్‌కు అనుమానం వచ్చింది. ముంబై పోలీ సులంటూ సైబర్ నేరగాళ్లు తన డబ్బును కాజే శారని పేర్కొంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మృతదేహం లభ్యం

బంట్వారం, అక్టోబర్17 : గుర్తుతెలియని ఓ యువకుడి మృత దేహం లభ్యమైన ఘ టన కర్ణా టకలోని చించోళి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చించోళి తాలుకా లోని తుంకుంటా-సళేబీరనల్లి రోడ్డు మా ర్గం పక్కన యువకుడి మృత దేహం కని పించడంతో స్థానికులు పోలీసులకు సమా చారం ఇచ్చారు. మృత దేహం వద్ద రక్తం మరకలు సైతం ఉన్నట్లు గుర్తించినట్లు చెప్పారు.
అయితే మృతుడి చేతిలో తెలుగు పేపర్ ఉందని చెబుతున్నారు. ఇదే కాక సంగారెడ్డి జిల్లా, మొగడంపల్లి పోలీస్ స్టేషన్ సరి హద్దు గుండా చించోళి మార్గంలో సుమారు 15 కిలోమీటర్ల దూరం ఉండడం వల్ల మృతుడు తెలంగాణకు చెం దిన వారై ఉంటారని భావి స్తున్నారు. సీఐ కపిల్‌దేవ్, ఎస్ఐ గంగమ్మ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇదేకాక డాగ్ స్క్వాడ్‌లతో పాటు ఫింగర్ ప్రింట్‌ల అధా రాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను కట్టడి చేయండి

ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ దశరథ్

సిటీబ్యూరో, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ): డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రొహి బిషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ అన్నారు. గ్రేటర్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆబ్కారీ నేరాలపై నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డీసీ దశరథ్ మాట్లాడుతూ.. జిల్లాలో డీటీఎఫ్, ఎక్సైజ్ బృందాలు డ్రగ్స్‌పై మరింత నిఘా పెంచాలని సూచించారు. గడిచిన సెప్టెంబర్ మాసంలో అధికారుల పనితీరు సంతృప్తికరంగా ఉన్నా.. డ్రగ్స్, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. గత నెలలో నాటు సారా కేంద్రాలపై పెద్ద ఎత్తున దాడులు నిర్వహించి 56 కేసులు నమోదు చేశా మని, 53 మంది నిందితులను అరెస్టు చేసి, 111లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నాటు సారాను పూర్తిగా నిర్మూ లించే దిశగా సిబ్బంది, అధికారులు మరింత కృషి చేయాలన్నారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌కు సంబంధించి మూడు కేసులు నమోదు చేసి, ఏడుగురిని అరెస్టు చేసి, వారి నుంచి 81 లీటర్ల నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్క ర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ మధ్యకాలంలో కొన్ని ముఠాలు నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్నాయని, దీనికి తోడు కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం నగరానికి సరఫరా అవు తుందన్నారు. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా విమానాశ్రయం వద్ద పటిష్ట నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈ సమావే శంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్, మేడ్చల్, మల్కాజి గిరి, సరూర్‌నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణప్రియ, ఎస్‌కె. ఫయాజుద్దీన్, కె.నవీన్‌కుమార్, ఎస్.ఉజ్వలారెడ్డి, కె.విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచండి

కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న మిషన్ భగీరథ కార్మికులు

కొడంగల్, అక్టోబర్ 17: మిషన్ భగీరథ పథకంలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని గురువారం స్థానిక కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా చాలీ చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం జీవన విధానానికి ఇబ్బందులకు గురౌతున్నట్లు ఆవేదన వ్యక్తంచేశారు. వేతనాలను పెంచడంతో పాటు పెట్రోల్ అలవెన్స్, వీక్లీ ఆఫ్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ పథకం కార్మికులు రాజు, శివకుమార్, రమేశ్‌గౌడ్, హన్మంతు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజన శ్రామిక యూనియన్ నూతన కార్యవర్గం

కొడంగల్, అక్టోబర్ 17: దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు ఆధ్వర్యంలో గురువారం స్థానిక అధితిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షుడిగా రాములమ్మ, కార్యదర్శిగా అనంతప్ప, ప్రధాన కార్యదర్శిగా వెంకటమ్మ, కోశాధికారిగా స్వప్న, సలహా దారు లుగా పద్మతో పాటు మరి కొందరిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని అధిక సంఖ్యలో దళిత బహుజన శ్రామికులు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సతీష్, రాములమ్మ పాల్గొన్నారు.

పాదయాత్రగా శబరిమలకు..

కులకచర్ల, అక్టోబర్ 17 : కులకచర్ల నుంచి పాదయాత్రగా శబరిమలకు అయ్యప్పస్వాములు బయలు దేరి వెళ్లారు. గురువారం మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కులకచర్ల గ్రామానికి చెందిన మోత్కూర్ చెన్నయ్య గురుస్వామి, పవన్ స్వామి పాదయాత్రగా బయలు దేరారు. వీరిని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, బుచ్చయ్యలు సన్మానించారు. అలాగే కులకచర్ల పెద్ద గేటు చౌరస్తాలో పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనాపూర్ రాఘవేం దర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇద్దరు అయ్యప్పస్వాములను ఘనంగా సన్మానించారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు.. తల్లీ కూతుళ్లకు గాయాలు

మొయినాబాద్, అక్టోబర్18: కారు అతి వేగంగా వచ్చి రోడ్డు మధ్యలో ఉన్న విద్యు త్ స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు పల్టీ కొట్టి తల్లీ, కూతురికి చేతి, కాలు విరిగింది. ఈ ఘటన గురు వారం మండల పరిధిలోని రాణే ఇంజిన్‌వాల్వ్స్ కంపెనీ సమీపంలో డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద హైదరాబాద్-బీజాపూర జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం సికింద్రాబాద్‌లోని సామశంకరమ్ స్టీట్‌కు చెందిన నవీన్, భార్య విమల(42), కూతురు నవ్యశ్రీ(13)లు ముగ్గురు కలిసి హైదరాబాద్ నుంచి వికారాబాద్ వైపు వెళ్తున్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్‌నగర్ రెవెన్యూలోని డబుల్ బెడ్ రూమ్‌ల సమీపా నికి రాగానే అతివేగంగా వచ్చిన కారు కొద్దిగా మూల మలుపు ఉండటంతో హఠాత్తుగా కారు మలుపడంతో రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ మధ్యకు దూసుకెళ్లి డివైడర్ మధ్య లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో కారు పల్టీ కొట్టి నుజ్జు నుజ్జు అయ్యింది. కారులో ప్రయా ణిస్తున్న విమల కుడి చేతి విరగగా, కూతురు నవ్యశ్రీ ఎడుమ కాలు విరిగింది. పెట్రోల్ మొబై లింగ్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స కోసం నగరం లోని ఓ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

మర్పల్లి, అక్టోబర్17: మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్ర వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు ఏఎంసీ కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక మార్కెట్‌లో చైర్మన్‌గా మహేం దర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా జి మల్లేష్‌యాదవ్‌లతో పాటు కమిటీ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం ఉం టుందన్నారు. కార్యక్రమానికి స్పీకర్ జి ప్రసాద్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలియజేశారు. రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆదర్శ పాఠశాలలో అధ్యాపకులు కావాలి

మర్పల్లి, అక్టోబర్ 1 7: మర్పల్లి ఆదర్శపాఠశాలలో ఇంగ్లిష్, జువాలజీ బోధించుటకు అతిథి అధ్యాపకులు కావాలని ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ ప్రమీల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ ఎంఏ బీఈడీ, జువాలాజీ ఎంఎస్సీ మరియు బీఈడీ అర్హతలు కలిగిన అభ్యర్థులు ఒకజత జిరాక్స్ తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆదర్శ పాఠశాలలో హాజరు కావాలని ఆమె కోరారు

ఉచితంగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

వికారాబాద్, అక్టోబర్ 17 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సౌజన్యంతో జిల్లాలోని పాడి పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నిరోధ టీకాలు వేస్తు న్నట్లు జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సదానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ సిబ్బంది 60 బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ ఊరు, ఇల్లిల్లూ తిరిగి జిల్లాలోని 2 లక్షల ఆవులు గేదెలకు ఉచితంగా గాలి కుంటు నిరోధక టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. తరచుగా వ్యాప్తి చెంది పాడి రైతులకు తీవ్ర నష్టం కలిగించే ఈ గాలికుంటు వ్యాధిని అరికట్టవచ్చని, పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సదానందం సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను Bollu Anasuya W/o B. Thirupathaiah, aged 42 years, Occ: House hold, R/o H.No.1-184, Tatikonda village, Bhoothpur Mandal, Mahabubnagar District, T.S., వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిపో ఈ